పది పరీక్షలకు సర్వం సిద్ధం

జిల్లా విద్యాశాఖధికారి ప్రేమ్ కుమార్

17నుండి పరీక్షలు ప్రారంభం

జిల్లా నుండి హాజరుకానున్న విద్యార్థులు 29,927 మంది

విశాలాంధ్ర-పీఎం పాలెం: రాష్ట్రం లో10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెల 17 నుండి ప్రారంభమై ఏప్రిల్ 1వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా విద్యాశాఖధికారి ప్రేమ్ కుమార్ శనివారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం లో తెలిపారు. ఉదయం 09.30 గం. నుండి మధ్యాహ్నం 12.45 వరకు కొనసాగుతాయని , ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ఓపెన్ స్కూల్ పరీక్షలు ఈ నెల 17 నుండి 28 వ తేదీ వరకు జరుగుతాయన్నారు. విశాఖ జిల్లా నుండి 29,927 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరవుతున్నారు. వీరిలో 26,523 మంది విద్యార్థులు రెగ్యులర్ విద్యార్థులు మరియు 1404 మంది విద్యార్థులు ప్రైవేట్ అభ్యర్థులుగా పరీక్షలకు హాజరవుతున్నారు.ఇంకా 2124 మంది విద్యార్థులు వొకేషన్ ట్రేడ్ రాస్తారన్నారు.వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 15,094 మంది బాలురు మరియు 13,429 మంది బాలికలు హాజరవుతున్నారు.పరీక్షలకు హాజరవుతున్న 265 వికలాంగు విద్యార్థులు సౌలభ్యం కోసం గ్రౌండ్‌ఫ్లోర్లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షల నిర్వహణ కోసం134 సాధారణ కేంద్రాలు గుర్తించబడ్డాయిని,వీటిలో 48 ఎ కేటగిరీ కేంద్రాలు,71 బి కేటగిరీ కేంద్రాలు, 09 సి కేటగిరీ కేంద్రాలు గుర్తించబడ్డాయన్నారు. జిల్లాలో ముందుస్తు గుర్తుంచిన సమస్యాత్మక 6పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసారు.134 పరీక్షా కేంద్రాలకు 134 మంది చీఫ్ సూపరింటెండెంట్లు,134 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు మరియు 1472 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఎపిఓఎస్ఎస్ టెన్త్‌పరీక్షా కేంద్రాలకు 15మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 15 మంది డిపార్ట్మెంటల్ అధికారులు మరియు 40మంది ఇన్విజిలేటర్లను నియమించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చోవడానికి మంచి ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు కల్పించామన్నారు.అన్ని పరీక్ష కేంద్రాలలో 144 సెక్షన్ విధించారు. మంచినీటి సౌకర్యం,ప్రథమ చికిత్స సిబ్బంది,ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నామని డిఈఓ తెలిపారు. హాల్‌టికెట్ ఆధారంగా ఆర్‌టీసీ ఉచితంగా రవాణా సౌకర్యాన్ని కల్పిస్తోంది.ఎలక్ట్రానిక వస్తువులు అంటే మొబైల్ ఫోన్, స్మార్ట్ వాచ్ పరీక్షా కేంద్రానికి తీసుకురావద్దని ఆదేశాలు జారీ చేశామని డి.ఈ.ఓ.తెలిపారు.

17న విశాఖకు సీఐఎస్ఎఫ్ సైక్లోథాన్

స్వాగతం పలకనున్న పోర్ట్ చైర్‌పర్సన్ డా ఎం అంగముత్తు, విశాఖ జిల్లా కలెక్టర్, సిఐఎస్ఎఫ్ విశాఖ యూనిట్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ 56వ స్థాపన దినోత్సవం సందర్భంగా, "సురక్షిత

తీరాలు, సమృద్ధి భారతదేశం" అనే థీమ్‌తో దేశవ్యాప్త సైక్లోథాన్ ను నిర్వహిస్తున్నారు. భారత తీర ప్రాంతాన్ని పూర్తిగా చుట్టేలా ఈ సైకిల్ యాత్రను రూపొందించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్చి 7న అరక్కోణం, తమిళనాడు నుండి సైకిల్ ర్యాలీ ని వర్చువల్‌గా ప్రారంభించారు. తీర ప్రాంత ప్రజలకు జాతీయ భద్రత పట్ల అవగాహన కల్పించడం, ఉగ్రవాదం, మాదక ద్రవ్యాలు, ఆయుధాలు మరియు పేలుడు పదార్థాలు వంటి ముప్పులపై వారికి సూచనలు ఇవ్వడం ఈ సైక్లోథాన్ ప్రధాన లక్ష్యం. స్థానికులు భద్రతా సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, ముఖ్యంగా యువతకు మాదక ద్రవ్యాల ముప్పు తీర భద్రత ప్రాముఖ్యత గురించి చైతన్యం కల్పించడమే ప్రధాన లక్ష్యం. ఈ సైక్లోథాన్ మార్చి 17న విశాఖపట్నంకు చేరుకోనుంది. ఈ సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో ర్యాలీకి సాంప్రదాయ స్వాగతం అందించేందుకు బీచ్ రోడ్ లో విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇక ర్యాలీని కొనసాగించేదుకు వీలుగా 18న ప్రత్యేక సెండ్-ఆఫ్ కార్యక్రమం నిర్వహించనుంది. సైక్లోథాన్‌కు ఫ్లాగ్‌ఆఫ్ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి విశాఖ పట్నం పోర్టు చైర్మన్ డా. ఎం.అంగముత్తు, ప్రధానఅతిథిగా హాజరు కానున్నారు. విశాఖజిల్లా కలెక్టర్, విశాఖపట్నం పరిపాలనా అధికారులు, పోర్ట్ సీఐఎస్ఎఫ్ విభాగం కూడా కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ స్థానిక ప్రజలను చైతన్య పరచేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనుంది, ముఖ్యంగా యువతలో తీర భద్రతపై అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించనుంది. ఈ వివరాలను పోర్ట్ కార్యదర్శి టీ వేణుగోపాల్ మీడియాకు తెలియజేశారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో పాల్గొనండి

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా శనివారం ఇంచార్జ్ కార్యనిర్వహణ అధి కారి కె సుబ్బారావు ప్రధాన రాజగోపురం, వద్ద ఉద్యోగులు అధికారుల తో కలిసి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో పాల్గొనండి పర్యావరణాన్ని పరిరక్షించండి అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ సంచుల వాడకం మానేద్దాం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. కాగితపు /గుడ్డ సంచు లు వాడండి పర్యావరణాన్ని కాపాడండి. ప్లాస్టిక్ వాడకం తగ్గించు కుందాం ప్రకృతి సంపదను రక్షించుకుందాం. ప్లాస్టిక్ పాత్రలలో ఆహారం హానికరం-స్టీలు/పింగాణి/మట్టి పాత్రలు శ్రేయస్కరం. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి అందరం భాగస్వాములం అవుదాం అని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ స్వచ్ఛత అనేది నాగరికతకు, సంస్కృతికి ప్రతిబింబమని, ఎక్కడైతే స్వచ్ఛత బాగుంటుందో అక్కడ పరిపాలన, క్రమశిక్షణ బాగున్నట్లు అనే నానుడి ఉందన్నారు. ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్త, రసాయన చెత్తలను వేర్వేరుగా వేయాలని ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి ఆనంద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, శానిటేషన్ పర్యవేక్షణ అధికారి రాజ్యలక్ష్మి, శానిటేషన్ సిబ్బంది ఉద్యోగుల పాల్గొన్నారు.

అదివాసీ మహిళలకు గీతం బిజినెస్ స్కూల్ ఉపాధి శిక్షణ

విశాలాంధ్ర-మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ రాజు లోని వివిధ గ్రామాల జిల్లా అదివాసీ మహిళలందరికీ విద్య, ఉపాధి శిక్షణా కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. అరకువెలీలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమాల లో గీతం బిజినెస్ స్కూల్ ప్రొఫెసర్లు షీలా, డాక్టర్ కృష్ణ కుమారి, డాక్టర్ శ్రీలలిత సాగి పాల్గొని మహిళలకు స్థానికంగా లభించే ఆకులతో ప్లేట్లు ఇతర సామగ్రి తయారీపై నైపుణ్య శిక్షణ అందించారు. ఈ శిక్షణ ఆదివాసీ మహిళలకు విలువైన వ్యాపార నైపుణ్యాలను నేర్పించడంతో పాటు, వారికి స్థిరమైన ఆదాయాన్ని సంపాదించడానికి మరియు వారి జీవన ఉపాధిని మెరుగుపర్చడానికి ఉపకరిస్తుందని ప్రొఫెసర్ షీలా పేర్కొన్నారు.ఈ శిక్షణ అనంతరం స్థానిక మహిళలు తక్షణం తమ ఉత్పత్తులు తయారు చేయడానికి వీలుగా హత్తాగూడా, తురైగూడా, కరైగూడా, చినాల్గూడా మహిళలకు ఆకులతో ప్లేట్లు తయారు చేసే యంత్రాన్ని అందించారు. టొయోట్సు రేర్ ఎర్త్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ యంత్రాన్ని తమ సిఎస్ఆర్ నిధుల నుంచి అందించిం చడానికి ముందుకు వచ్చింది. ఈ యంత్రం ఆదివాశీ మహిళల ఉపాది మార్గాల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతూ, వారి వ్యాపార కార్యక్రమాలను సుల భతరం చేస్తుందని సంస్థ ఉపాధ్యక్షుడు డాక్టర్ మురళీధర రావు పేర్కొన్నారు. గీతం బిజినెస్ స్కూల్ ఫ్యాకల్టీ సభ్యుల కృషిని అభినందించారు.

ఆగ్నివీర్ నియామకాలకు ప్రకటన విడుదల

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: ఆగ్నివీర్ రిక్రూట్మెంట్ 2025-26 భారత సైన్యం అగ్నిపథ్ పథకంలో చేరడం కోసం ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అర్హత కలిగిన అభ్యర్థులు ఏప్రిల్ 10వ తేదీ వరకు ఆగ్నివీర్ ర్యాలీకి దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తిగల అభ్యర్థులు సైన్యపు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి పూర్తి నోటిఫికేషన్ ను పరిశీలించవచ్చు. అభ్యర్థులు ఇప్పుడు రెండు కేటగిరీలకు దరఖాస్తు చేయవచ్చు. ఎన్ సిసి, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లొమా హోల్డర్లకు బోనస్ మార్కులు వుంటాయి అన్నారు. ప్రవేశపరీక్ష 13 భాషల్లో అందుబాటులో ఉంటుందని, అందులో తమిళం కూడా ఉంటుందన్నారు. ఆగ్నివీర్ జనరల్ డ్యూటీ పదవులకు కనిష్టంగా 10 వ తరగతి అర్హత ఉండాలి, ట్రేడ్‌మెన్ రోల్స్ కోసం కనిష్ఠంగా క్లాస్ 8 అర్హత అవసరమన్నారు. దీంతో పాటు, భారత సైన్యం హవల్దార్, జూనియర్ కమిషన్ ఆఫీసర్, రిలీజియస్ టీచర్ జూనియర్ కమిషన్ ఆఫీసర్, నర్సింగ్ అసిస్టెంట్/నర్సింగ్ అసిస్టెంట్ వెటర్నరీ, సిపాయి ఫార్మా అలాగే మరిన్ని నోటిఫికేషన్లను కూడా విడుదల చేసింది.

ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర -తగరపువలస: స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వ ర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరిగింది.

ఈ కార్యక్రమం భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్, హెడ్‌అఫ్‌ది డిపార్ట్మెంట్ కామర్స్ డాక్టర్ చీడి విష్ణుమూర్తి మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు చాలా బలమైనవని వినియోగ దారులు తమ హక్కులపట్ల అవగాహన కలిగి ఉండాలని వస్తువుల విని యోగంలో అనేక చట్టాలున్నాయని వినియోగదారుడు వస్తువుల పట్ల అసంతృప్తిగా ఉన్న వినియోగదారుల ఫోరంను ఆశ్రయించని తెలిపారు. కార్యక్రమానికి అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి సహదేవుడు ఇంటర్న్‌షిప్ కోఆర్డినేటర్ వైశ్రీనివాసరావు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలు ప్రగతికి మూలం

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ (బెంగళూరు) అధిపతి ఆచార్య దయాసాగర్

విశాలాంధ్ర-విశాఖపట్నం: నూతన ఆవిష్కరణలు దేశ అభివృద్ధికి ఎంతో కీలక మని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ (బెంగళూరు) అధిపతి ఆచార్య బి.ఎస్ దయాసాగర్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆచార్య దయాసాగర్ ప్రసంగిస్తూ సహజ మానవ మేధాతోనే కృత్రిమ మేధ మనుగడ సాధ్యపడుతుందని చెప్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగంతో సర్ సి.వి రామన్ కు ఉన్న అనుబంధాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం మ్యాథమెటికల్ మార్ఫోలజీ, ఫ్రాక్షన్ జామెంట్రీ అంశాలపై కీలక ప్రసంగం అందజేశారు. వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆసక్తిని, అభిరుచిని తెలుసుకునే ప్రయత్నం చేయాలని, తదనగుణంగా సాగాలని సూచించారు. ప్రస్తుతం శర వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ, ఎంఎల్, క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికతలకు విభిన్న శాస్త్రాలతో అనుసంధానం కలిగి ఉన్నాయనే విషయాన్ని తెలుసుకోమని సూచించారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

అనంతరం ప్రతి విభాగంలో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు యోగ్యతా పత్రాలను, క్రీడలు,మేధో పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. సైన్స్ కళాశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు, పూర్వ రెక్టర్ ఆచార్య కె.సమత విభాగాధిపతులు, ఆచార్యులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం సైన్స్ పట్ల ప్రజలలో అవగాహన కలిగించే విధంగా విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించారు.

విద్యార్థుల చే స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించిన ముమ్మన

విశాలాంధ్ర-పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు పాపయ్యరాజు పాలెంలో అధికారులు నిర్వహించిన స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి నేత, స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని, పరిసరాల పరిశుభ్రత, సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులు ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పరిసరాలను శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నార. కిరాణా షాప్స్, మాంసం, చేపలు, దుకాణాలు,ఇతర వ్యాపారం చేసే వారందరూ కూడా ప్లాస్టిక్ కవర్లు బదులుగా గుడ్డ, నార సంచులను మాత్రమే వినియోగించాలని తెలిపారు,. కార్యక్రమంలో రోమాల నూకరాజు, కె.శ్రీను కూటమి నాయకులు రామునాయుడు, కంచిబోయిన వెంకట సంతోష్,కెవిఆర్ లక్ష్మి,చిట్టి భవాని,వరూధిని,చిన్నం నాయుడు,సంగమేశ్వర రావు,స్కేటింగ్ మురళి,కోలనీ ప్రతినిధులు,95వ వార్డు శానిటేషన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, శానిటేషన్ సెక్రటరీలు,ఆర్.పి మహిళలు,శానిటేషన్ సూపర్వైజర్లు,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలకు 4,631 బయోమెట్రిక్ యంత్రాలు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: వివిధ రకాల సర్వేలు, సేవలు అందించేందుకు వీలుగా జిల్లా లోని గ్రామ, వార్డు సచివాలయాలకు కొత్తగా 4,631 బయోమెట్రిక్ యంత్రాలు వచ్చినట్లు జిల్లా కో-ఆర్డినేటర్ ఉషారాణి తెలిపారు. జిల్లాకు వచ్చిన సంబంధిత యంత్రాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా శనివారం అందజేసినట్లు చెప్పారు. దీని ద్వారా సేవలను మరింత వేగవంతంగా అందజేసేందుకు, సాంకేతిక కార్యకలాపాలను త్వరగా నిర్వహించేందుకు వీలుపడుతుందని ఆమె పేర్కొన్నారు.

జెడ్‌పీ స్థాయి కమిటీ సమావేశంలో

వైద్య ఆరోగ్య శాఖ పై వాడి వేడి చర్చ

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: జెడ్‌పీ స్థాయి కమిటీ సమా వేశంలో వైద్య ఆరోగ్య శాఖపై వాడి వేడి చర్చ సాగింది. హెల్త్ కార్డు,కెజిహెచ్ లో సౌకర్యాలు , పంచనామా అంశాలపై ప్రధానంగా చర్చించారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన 1 నుండి 7 స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించారు. జెడ్ పి సిఈఓ వి.నారాయణమూర్తి పాల్గొన్నారు. కె.జి.హెచ్ లో పోస్టుమార్టం చాలా జాప్యం జరుగుతుందని చైర్ పర్సన్ పర్యవేక్షకులను కె.జి.హెచ్ వారిని ప్రశ్నించగా పోస్టు మార్టం చేయాలంటే పోలీసు శాఖవారు పంచనామా చేయాలని తదుపరి మాత్రమే పోస్టు మార్టం చేయగలమని పంచనామా అలస్యం అగుటవలన పోస్టుమార్టంలో జాప్యం జరుగుతుందని తెలియజేసారు. గిరిజన ప్రాంత ప్రజల కొరకు కె.జి.హెచ్ లో ప్రత్యేకంగా వేయిటింగ్ హాలు నిర్మించామని అందు అన్ని సదుపాయాలు కల్పించడం జరిగినదని వాటిని గిరిజన ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారు మాట్లాడుతూ కేన్సర్ పై ప్రత్యేకంగా ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ కేన్సర్లపై సర్వేలు జరుగుతున్నాయని తెలియజేసారు. దేవరాపల్లి జడ్.పి.టి.సి మాట్లాడుతూ డి.ఆర్.డి.ఎ. వారిని గొర్రెలు, మేకల మీద ప్రభుత్వ వారు అమలు జరుపుతున్న స్కీములు గూర్చి తెలియజేయమని కోరగా గౌరవ చైర్ పర్సన్ వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దిశా చాలా స్కీములు వున్నాయని వాటిని వినియోగించుకోవలసిందిగా సభ్యులను కోరారు. సామాజిక పింఛన్లు మంజూరులో వితంతు పింఛన్లు మంజూరుకు తీవ్రజాప్యం జరుగుతున్నదని. సభ్యులు కోరగా డి.ఆర్.డి.ఎ అధికారి సమాధానం చెప్పుతూ ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగినదని మంజూరు అయినవెంటనే లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయగలమని తెలియజేసారు.హౌసింగ్ శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం సర్వేలు జరుగుతున్నవని సర్వే పూర్తి అయినవెంటనే లబ్దిదారులను గుర్తించగలమని తెలియజేసారు. స్థాయి కమిటీ చైర్ పర్సన్ ఈల్లె అనురాధ మాట్లాడుతూ బాలికల సంరక్షణ కొరకు శాఖాపరంగా ఏమి చర్యలు తీసుకొనుచున్నారని ప్రశ్నించారు. అంగన్ వాడీ సెంటర్లలో పిల్లల డ్రాప్ అవుట్స్ పెరుగుతున్నాయని వాటికి వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జడ్.పి.టి.సి అరుకు శెట్టి రోషిణి మాట్లాడుతూ పేషెంట్స్ హెల్త్ రికార్డు తెలుసుకొనేందుకు హెల్త్ కార్డులు జారీచేయాలని కోరగా పర్యవేక్షకులు, కె.జి. హెచ్ వారు మాట్లాడుతూ, ప్రస్తుతం సాఫ్ట్ వేర్ అప్డేట్ అవుతుందని త్వరలోనే అవుట్ పేషెంట్ ప్రతీరోజు చూసే ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ గిరిజన ప్రాంతమైన పాడేరు మండలంలో 108 సౌకర్యం కల్పించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నదని విషయం నోటిసుకు వచ్చిందని వెంటనే సత్వర చర్యలు తీసుకోవాలని 108 శాఖవారిని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి లు, మూడు జిల్లాల జిల్లా స్థాయి అధికారులు, జిల్లా పరిషత్, విశాఖపట్నము పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దిబ్బడిపాలెం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు

ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఆనందపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ప్రతినెలలో మూడో శనివారంలో భాగంగా స్వచ్ఛాంధ్ర &స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఆనందపురం మండలం గిడిజాల గ్రామ పంచాయతీ దిబ్బడిపాలెం లో జరిగిన కార్యక్రమంలో భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు శనివారం పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలతో కలసి కాలువలను శుబ్రము చేయడంతో పాటు వీధులను తుడిచారు. కార్యక్రమంలో జలజీవన్ మిషన్ నిధులతో ఏర్పాటు చేసిన 30 కి.లీ ఓవర్ హెడ్ ట్యాంక్ను ప్రారంబించడంతో పాటు, సామాజిక ఇంకుడు గుంత ఏర్పాటుకు శంఖుస్థాపన చేశారు. గ్రామంలోని హరిత రాయబారులను సన్మానించి వారికి బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, గ్రామీణ నీతి సరఫరా ఈఈ, ఏ.ఈఈ, మండల పరిషద్ అభివృద్ధి అధికారి, విస్తరణాధికారితో పాటు ఇతర మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు. శాసనసభ్యులతో పాటు స్థానిక నాయకులు ఘట్టమనేని బోస్ బాబు , కోరాడ రాము , షినగం రామకృష్ణ, కోరాడ వైకుంతం పాల్గొన్నారు.

సింగల్ యూస్ ప్లాస్టిక్‌ను తరిమేద్దాం...

నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : సింగల్ యూస్ ప్లాస్టిక్ ను విశాఖ నగరం నుండి తరిమేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి నగర ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఆమె రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా విశాఖ లోని సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ హరేంద్రి ప్రసాద్, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, డిప్యూటీ మేయర్లు, జియాని శ్రీధర్ కట్టమూరి సతీష్, కార్పొరేటర్లు, జీవీఎంసీ ఉన్నతాధికారులు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర -స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్ చేసి ప్రజాప్రతినిధులతో కలిపి విశాఖ నగర పరిశుభ్రతకు సింగల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డివి రమణమూర్తి ఎస్ఎస్ వర్మ ఆర్ సోమనారాయణ, జోనల్ కమిషనర్ మరియు సీఎంఓహెచ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్‌ను నిషేదిద్దాం...

ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

విశాలాంధ్ర-పెందుర్తి : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని తరిమేద్దాం

పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం పెందుర్తి మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రమేష్ బాబు, అధికారులు విద్యార్థుల చేత స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు పారిశుధ్య కార్మికులతో కలిసి కాసేపు పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ జోన్ - 8 కమిషనర్ కే హేమావతి, ఎంపీడీవో వెంకట్రావు, బీజేపీ పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు, జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షుడు కరకదేముడు, జనసేన మండల అధ్యక్షుడు కొరుపోలు రాము నాయుడు, సేనాపతి సోమశేఖర్ బైలపూడి హరగోపాల్ గొర్లె అప్పారావు, ఆర్ఎస్ నాయుడు, వేగి పరమేశ్వరరావు పీల జితేంద్ర జీవీఎంసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు పర్యావరణానికి హానికరం

కార్పొరేటర్ మంగమ్మ

విశాలాంధ్ర-మధురవాద: ప్లాస్టిక్ కవర్లు పర్యావరణానికి హానికరమే గాక మూగజీవాలకు ప్రాణాంతకమని, వ్యాపారులు వాటిని వాడకుండా పర్యావరణ హితమైన సంచులు వాడాలని జీవియంసి జోన్2, పరిధి 7వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు పిల్లా మంగమ్మ వ్యాపారులకు

వివరించారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం మధురవాడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ వాడకం పై ప్రజలకు అవగాహన ఉండాలని సూచిస్తూ, ఆ పరిసరాలలోగల పలు వ్యాపారుల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వాడవద్దని, బయో కవర్లు వాడాలని సూచించారు.ప్లాస్టిక్ వల్లన వచ్చే ఇబ్బందులని తెలియజేశారు. అనంతరం హాస్పిటల్ లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగం గా హాస్పిటల్ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జోన్. 2.ఏయంఓహెచ్.కిషోర్,యస్సెస్. శ్రీనివాస్ రాజు,ప్రవీణ్ సీఓ.7వార్డు సంతోష్. జోన్ 2, శానిటరీ సెక్రటరీ లు,ఆర్పీ లు,, సచివాలయం సిబ్బంది తధితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్-స్వచ్ఛ విశాఖ

విశాలాంధ్ర-తగరపువలస: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛతదినం గా ప్రకటించిన సందర్భంగా కలెక్టర్, జి.వి.ఎం.సి కమిషనర్ ఆదేశాను సారం జోన్ 1 భీమిలి పరిధి 4వ వార్డులలో గల తగరపు వలస అంబేద్కర్ జంక్షన్ వద్ద, మార్కెట్ ఏరియావద్ద, భీమిలి గంటస్తంభం వద్ద,పెద్ద బజార్ ఏరియా, చేపలుప్పడ వద్ద ఏరియాలలో జోనల్ కమిషనర్ వారి ఆధ్వర్యంలో వివిధ పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా అక్కడకు విచ్చేసిన వారందరికి ఒక్కసారి ఉపయోగించి పడవేసే ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరిగే అనర్థాలు వాటి నియంత్రణ , ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగం కోసం తెలియజేశారు. అందరితో స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, జోనల్ స్థాయి విభాగపు అధికారులు, ఇతర జోనల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, ఆర్పీలు, మహిళా సంఘ సభ్యులు స్వచ్ఛంధ సంస్థల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధించి... పర్యావరణాన్ని కాపాడాలి

విశాలాంధ్ర-మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డులో స్వచ్ఛ సర్వేక్ష గుడ్డ సంచులు వాడాలని పర్యావరణాన్ని కాపాడాలని పిలుపుమేరకు జీవీఎంసీ, ఆధ్వర్యంలో. శనివారం మల్కాపురం మార్కెట్ వద్ద ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని గుడ్డ సంచులు వాడాలని కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని వర్తక సంఘం వారు, డ్వాక్రా మహిళలు ఆర్.పి.తో కరపత్రాలు గుడ్డసంచులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్రప్రదేశ్ కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షను పూర్తి చేసే విధంగా ప్రతి ఒక్కరూ ముందుకి వెళ్లాలని కోరారు కార్యక్రమంలో సాని టరీ ఇన్స్‌సెప్పక్టర్ సూపర్వైసర్లు టీడీపీ నాయకులు ఊరుకుటి పైడిరాజు చంద్రమౌళి పద్మజా తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ...

విశాలాంధ్ర-మల్కాపురం: 40వ వార్డు పరిధిలో ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమాన్ని వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడుతూ పర్యావరణానికి హానికరమైన సింగల్ యూజ్ ప్లాస్టిక్ కు స్వస్తి పలికి గుడ్డ, నార సంచులనే వాడాలని పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని కోరారు. అనంతరం ఈఎస్ఐ సూపరింటెండెంట్ బీవీ రామణమూర్తితో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ సోమశేఖర్ డాక్టర్ సునీత, డాక్టర్ ఫణీంద్ర, నర్సింగ్ సూపర్డెంట్ నాగమణి, ఈఎస్ఐ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా ప్లాస్టిక్ ను నివారించాలి



విశాలాంధ్ర -కొవ్వాడ: జీవీఎంసీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్లాస్టిక్‌ని నిర్మూలిద్దాం పర్యా వరణాన్ని కాపాడుదాం అనే కార్యక్రమం 5వ వార్డ్ రాజీవ్ గృహకల్ప కాలనీలో కార్పొ రేటర్ మొల్లి హేమలత ముఖ్యఅతిథి గా జీవీఎంసీ పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌నీ నివారణ కార్యక్రమం జరిగింది. అనంతరం కార్పొరేటర్ మొల్లి హేమలత శానిటేషన్ ఇన్స్పెక్టర్, సచివాలయం సిబ్బంది,డ్వాక్రా సంఘాలు స్థానిక మహిళలు ప్రజలు చేత ప్లాస్టిక్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ కాకర శ్రీను,స్థానిక నాయకులు ఓలేటి శ్రావణ్,డ్వాక్రా సంఘాల మహిళలు,జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ పేరు ప్రఖ్యాతులకు ప్రతీక పిఠాపురం సభ

ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

విశాలాంధ్ర-పెందుర్తి: జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరు ప్రతిష్ఠలకు ప్రతీకగా పిఠాపురంలో శుక్రవారం నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ సభ నిలిచిందని ఆ పార్టీ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షుడు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పేర్కొన్నారు. సుజాతనగర్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీ తెలంగాణ తమిళనాడు కర్ణాటక కేరళ రాష్ట్రాలతో పాటు ముంబై సహా విదేశాల నుండి భారీ సంఖ్యలో పిఠాపురం సభకు ఆయన అభిమానులు తరలివచ్చారని వెల్లడించారు. ఇటీవల కాలంలో ఏ రాజకీయ పార్టీ కూడా ఇంతటి బహిరంగ సభను నిర్వహించలేదని తెలిపారు. సభలో పవన్ మాట్లాడిన తీరు ఎంతో హుందాగా దేశానికి రాష్ట్రానికి అభివృద్ధి దిక్సూచిగా నిలిచిందన్నారు. ఎన్డీఏ హయాంలో అన్ని ప్రాంతాలు అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతున్నాయని స్పష్టం చేశారు. పెందుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాగా పెందుర్తి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉండడంతో వాటిని కాజేయ చేయడానికి అనేకమంది ప్రయత్నిస్తున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయని అలాంటి చర్యలును ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోనని తెలియజేశారు. తనకు గాని తన రక్తసంబంధీకులకు గాని భూ వివాదాలతో ఎలాంటి ప్రమేయం లేదని తన పేరు చెప్పి ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. భూకబ్జాలపై మీడియాలో వస్తున్న కథనాలను పరిశీలిస్తున్నామని దీనిపై అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఆర్ పురంలో అక్రమ క్వారీ తవ్వకాలపై మీడియా ప్రశ్నించగా దీనిపై చర్యల కోసం సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు తెలియజేశారు. భూ కబ్జాలపై అర్ధరాత్రి వేల ఫోన్ చేసిన స్పందిస్తానని పేర్కొన్నారు. సమావేశంలో బీజేపీ పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు, సీనియర్ నాయకులు అయితి సింహాచలం నాయుడు, కేఎన్ఆర్, బయలుపూడి హరి గోపాల్, వార్డు అధ్యక్షులు సేనాపతి సోమశేఖర్, దాడి సంతోష్, నూకరాజు, గొర్లె అప్పారావు, ఆర్ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో ఏకాకిగా మిగిలిపోనున్న జగన్మోహన్‌రెడ్డి

– చంద్రంపాలెం హైస్కూల్ ను చక్కదిద్దుతున్నాం

– ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కొమ్మాది : జగన్మోహన్ రెడ్డిని నమ్మి అవమానాల పాలైన మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి తిరుగుబాటు చేస్తే చంద్రబాబుపై ప్రేమ ఎక్కువైందని విమర్శలు చేయడం వైసీపీ నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 6 వ వార్డులో రూ.3.29 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడారు. జగన్ కు ఆత్మగా ఉంటూ జైలు జీవితాన్ని గడిపిన సాయిరెడ్డి సైతం వైసీపీకి దూరమయ్యారని పేర్కొన్నారు. భారీ వలసలతో ఆ పార్టీలో చివరకు జగన్మోహన్ రెడ్డి ఒక్కరే మిగులుతారన్నారు. పనిచేసే ప్రజా ప్రభుత్వానికి అడ్డంకులు సృష్టిస్తున్న వైసీపీ విధానాలు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల నాటికి ఆ పార్టీ పదకొండు స్థానాల నుంచి ఒక స్థానానికి పడిపోతుందని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థులు గల చంద్రంపాలెం హైస్కూల్ ను 2014-19లో విద్యా శాఖ మంత్రిగా ఉన్నత స్థానానికి తీసుకువెళ్లానని, వైసీపీ హయంలో అభివృద్ధి జరగక పోగా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయిందని చెప్పారు. గంజాయి, మాదక ద్రవ్యాలతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు గ్రూపులు కట్టి పరస్పరం దాడులు చేసుకునే స్థాయికి వెళ్లారని తెలిపారు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో తాను అసెంబ్లీలో ఉన్నందున తన కుమారుడు రవితేజను వివరాలు తెలుసుకోవాలని హైస్కూల్ కు పంపానని వివరించారు. పోలీస్, జీవీఎంసీ, విద్యా శాఖ ప్రతినిధులతో పాటు రవితేజ కూడా పాల్గొని సమావేశంలో చర్చించిన వివరాలను తనకు తెలియజేశారని వెల్లడించారు. విజువల్స్ ను సైతం చూడకుండా హెడ్ మాస్టర్ కుర్చీలో రవితేజ కూర్చున్నారని తప్పుడు కథనాలు రాయడం సరి కాదన్నారు. టీచర్లంటే తమకు అపారమైన గౌరవముందని, ఎప్పుడూ హెడ్ మాస్టర్ కుర్చీలో కూర్చోలేదని పేర్కొన్నారు. అధికారుల కుర్చీల్లో కూర్చుని వారినే నిలదీసిన చరిత్ర వైసీపీ నాయకులదని గంటా విమర్శించారు. చంద్రంపాలెం హైస్కూల్ ను గాడిలో పెట్టి పూర్వ వైభవం తీసుకు వస్తానని చెప్పారు.

మోడల్ నియోజకవర్గంగా భీమిలి

2014 – 19 లో భీమిలి అభివృద్ధికి రూ.4,700 కోట్లు ఖర్చు చేసి నెంబర్ వన్ గా నిలబెట్టానని, ఇప్పుడు కూడా అదే స్థాయిలో అభివృద్ధికి పెద్ద పీట వేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని గంటా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ పరిధిలో రూ.115 కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, శంకుస్థాపనలు చేస్తున్నామని ఆయన చెప్పారు. కొమ్మాదిలో అసంపూర్తిగా ఉన్న కళ్యాణమండపాన్ని వైసీపీ హయంలో పట్టించుకున్న పాపాన పోలేదని, మళ్లీ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని పూర్తి చేయడానికి రూ.80 లక్షలు కేటాయించామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలియజేశారు. ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు. 6 వ వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, 5 వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ ప్రణవ్ గోపాల్

విశాలాంధ్ర-విశాఖ: వీఎంఆర్డీఏలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చైర్ పర్సన్ ఎంవీ ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమీషనర్ కె.ఎస్. విశ్వనాధన్, గాయత్రి విద్యా పరిషత్తు స్కూల్ విద్యార్థినులు వీఎంఆర్డీఏ పార్కులో చెత్త తొలగించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా మన ఆరోగ్యం చక్కగా ఉంటుందని, ఈ నిరంతరం కొనసాగే ప్రక్రియ అని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు నిషేధించి భావితరాల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. మెట్రోపాలిటన్ కమీషనర్ విద్యార్థినులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా శుభ్రతను పాటించాలని, అనవసరమైన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కమీషనర్ రమేష్, స్థానిక కార్పొరేటర్ తెడ్డు నూకరత్నం, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, కార్యనిర్వహక ఇంజినీర్ భవానీశంకర్, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ శివానీ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో, కంప్యూటర్, వెయిటింగ్ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ప్రభుత్వ నిధులు 18 లక్షలు 50వేలతో కంప్యూటర్ హాల్ ప్రారంభం

విశాలాంధ్ర-ఆనందపురం: ఆనందపురం మండలం నేలతేరు కేజీబీవీ పాఠశాలలో మహాలక్ష్మి కల్చర్ అసోసియేషన్ అధినేత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ సహకారంతో 9 లక్షలతో ఏర్పాటుచేసిన వెయిటింగ్ హాలను శనివారం భీమిలి శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు చేతుల మీదగా ప్రారంభించారు. శ్రీ మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ ట్రస్ట్ అధినేత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ఆర్థిక సాయంతో విద్యార్థులు తల్లిదండ్రులు వేచి ఉండడానికి గది కావాలని కోరగా వెంటనే స్పందించిన బోస్ 9 లక్షల రూపాయలతో వెయిటింగ్ గదులు నిర్మించి ప్రారంభోత్సవం చేయించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. గంటా తనయుడు గంట రవితేజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగపర్చుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. ఘట్టమనేని అధినేత సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ కవి గురజాడ అప్పారావు చెప్పినట్లు సొంత లాభం కొంత మానుకొని పరులు కోసం పాటు పడరో అన్నట్లు ప్రతి విద్యార్థి ఉన్నతంగా విద్యను అభ్యసించి భవిష్యత్తులో పేదవారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చు కోవాలన్నారు . అలాగే పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు అలరించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గంటా రవితేజ గట్టనేని సుభాష్ చంద్రబోస్, ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, వెంకట్రావు, కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, స్థానిక సర్పంచ్ల లోడగల రాజేశ్వరి రమణ, ఎంపీటీసీ రౌతు శ్యామల, నాయకులు వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి బమ్మిడి ఉమా, బమ్మిడి తారక్, కోరాడ వైకుంఠం , ఆబోతు అప్పల రాము, కళాశాల ప్రిన్సిపల్ సత్య లావణ్య,ఎస్ఎంసి చైర్మన్ కోరుకొండ శివాజీ, వైస్ చైర్మన్ అప్పన్న, కో ఆప్షన్ సభ్యులు అక్కిరెడ్డి దేవుడు బాబు బోద్ధపు బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో వివిధ సౌకర్యాలు, అభివృద్ధి పనులపై సమీక్ష

విశాలాంధ్ర-సింహాచలం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ సెక్రెటరీ వినయ్ చంద్ మరియు కమిషనర్ కోదూరి రామచంద్ర మోహన్ ప్రధాన దేవాలయాలలో పాటించవలసిన కి పెర ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను రివ్యూ చేస్తూ పలు సూచనలు ఆదేశాలు జారిచేసారు సదరు ఆదేశాలు సూచనల మేరకు శనివారం ఆలయ కార్య నిర్వహణ అధికారి కె. సుబ్బారావు ఆలయ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి భక్తులు సందర్శన సమయాల్లో దేవాలయాల్లో చేయవలసిన వివిధ సౌకర్యాలు, అభివృద్ధి పనులపై సమీక్షించారు. స్వామివారి లడ్డు పులిహోర ప్రసాదం రుచిగా చూచిగా ఉండే విధంగా తయారుచేసి భక్తులకు అందించడం పై సమీక్షించారు. దేవాలయ పరిసర ప్రాంతాల్లో ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచటం శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వటం, శానిటరీ సిబ్బంది నిర్దేశించిన వేళలో హాజరై దేవాలయం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా సానిటరీ సూపర్వైజర్స్ పర్యవేక్షించాలి. భక్తుల సౌకర్యార్థం ప్రధాన దేవాలయం, ఉప ఆలయాలు, కాటేజీలు, కేశఖండన , వసతి (డార్మిటరీ), టాయిలెట్లు కోసం సూచించే సూచిక బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. క్లీనింగ్ షెడ్యూలు తయారు చేసుకొని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి ప్రతి వారం కార్య నిర్వహణ అధికారితో కలిసి మీటింగ్ ఏర్పాటు చేయాలని తెలియజేశారు అలాగే సెప్టెన్ ట్యాంకులు షెడ్యూల్ తయారు చేసుకొని ఆ ప్రకారంగా ట్యాంకు ల నిర్వహణ చేయాలని శానిటరీ సిబ్బందికి సూచించారు. స్వామివారి నిత్య అన్న ప్రసాదము మరియు ప్రసాదాలు వితరణ ప్రాంతాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని సంబంధిత అధికారులను తెలిపారు. సెక్యూరిటీ, సీసీ కెమెరాల నిర్వహణ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు నిర్ణయాలు తీసుకోవాలని తెలియజేశారు ఈ సమావేశంలో ఆలయ డిఈఓ రాధా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు రాంబాబు సహాయకారునిర్వహణాధికారి ఎన్ ఆనంద్ కుమార్ పిల్ల శ్రీనివాస్ పర్యవేక్షణ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

సింహాద్రి నాధుని నిత్యాన్నప్రసాద పథకానికి లక్ష విరాళం

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి నిత్య అన్న ప్రసాద పథకానికి విశాఖపట్నం ఎండాడకు చెందిన వాడపల్లి వీర వెంకట సత్యనారాయణ రాజు దంపతులు రూబీ1,01,116/- లు నగదు రూపంలో విరాళం అందించారు. వీరికి ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి విక్రం సీనియర్ సహాయకులు సూర్యనారాయణ స్వామివారి నిత్య అన్న ప్రసాద పథకం బాండ్ అందజేశారు. తదుపరి దాతకు దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి శేష వస్త్రంతో సత్కరించి ఆలయ పర్యవేక్షణ అధికారి ప్రసాదాలను అందించారు.

పది విద్యార్థులకు సాయి సంహిత ట్రస్ట్ పరీక్షా సామగ్రి అందజేత

విశాలాంధ్ర, తగరపువలస : స్థానిక జివియంసి ఉన్నత పాఠశాల రాయపాలెంలో ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి, పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఉపాధ్యాయుడు, సాయి సంహిత ట్రస్ట్ అధ్యక్షుడు రెడ్డిపల్లి అప్పలరాజు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేశారు. విద్యార్థులందరూ మంచి స్థాయికి ఎదగాలని ఆశీర్వదిస్తూ హాల్ టికెట్లు అందజేశారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు తమ ట్రస్ట్ ద్వారా సహాయాన్ని అందిస్తామని మాటిచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పరీక్షల పై విద్యార్థులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, ప్రమీల, కిరణ్, జగ్గు బాబు పేరెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెదగాడిలో క్షయ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-పెందుర్తి: శొంఠ్యాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పెదగాడి గ్రామంలో క్షయ వ్యాధిపై ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి వారోత్సవాల్లో భాగంగా గోపాలపట్నం ట్రీట్మెంట్ సూపర్వైజర్ చెన్న కనకారావు, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ వానపల్లి శ్రీనివాసరావు, హెల్త్ విజిటర్ శ్రీనివాస్, కాసా వెంకటరావు, మాధవి, రమ వైద్య సిబ్బంది పాల్గొని క్షయ వ్యాధి ద్వారా కలుగు నష్టాలను వివరించి ప్రభుత్వం అందిస్తున్న వైద్యం గురించి తెలియజేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి క్షయ వ్యాధి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కార్మిక నగర్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 97వ వార్డు కార్మిక నగర్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అధికారులు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు పాల్గొని సింగల్ యూస్ ప్లాస్టిక్ విడనాడి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు అవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్యోగుల చేత స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది స్థానిక నాయకులు రమణ, మంగరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

నరవ హైస్కూల్ విద్యార్థుల స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీ

విశాలాంధ్ర-పెందుర్తి : పెందుర్తి మండలం నరవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం ఉత్సాహంగా సాగింది. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ జెర్రిపోతుల నరేంద్ర, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, జనసేన సీనియర్ నాయకులు గల్లా శ్రీనివాసరావు పర్యవేక్షణలో విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర నినాదంతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం, సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నివారిద్దాం, మొక్కలను పెంచుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ విద్యార్థులు నినదించారు.

వెల్లంకిలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

విశాలాంధ్ర-ఆనందపురం: ఆనందపురం మండలం వెల్లంకి గ్రామపంచాయతీలో శనివారం స్వచ్ఛభారత్ & స్వచ్ఛ దివస్ కార్యక్రమం సంపూర్ణ ప్లాస్టిక్ నివారణ కోసం ప్రజల్లో అవగాహన , వెల్లంకి ప్రభుత్వ హైస్కూల్ నందు స్కూల్ పిల్లలు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు కూటమి నాయకుల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించి ప్లాస్టిక్ నిషేధం గురించి స్వచ్ఛభారత్ -స్వచ్ఛదివాస్ గురించి స్కూల్ పిల్లలకు అవగాహన జరిగిందని స్థానిక కార్యదర్శి శ్రీరామ్ మూర్తి తెలిపారు . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భీమిలి నూతన సీఐగా తిరుమలరావు

విశాలాంధ్ర-తగరపువలస : భీమునిపట్నం పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బి. తిరుమలరావు శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. 1998 బ్యాచ్ కు చెందిన తిరుమలరావు ఎస్ఐగా విశాఖ సిటీలో పలు స్టేషన్లలో విధులు చేపట్టారు. సీఐగా పదోన్నతి పొందిన తరువాత ఎయిర్పోర్ట్, ఇంటిలిజెన్స్, త్రీ టౌన్, ఫోర్త్ టౌన్ సీఐగా పనిచేశారు. అనంతరం టూ టౌన్ సీఐగా విధులు చేపట్టిన ఆయనను భీమిలి సీఐగా బదిలీ కావడంతో శనివారం ఉదయం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు సిబ్బందితో కలిసి కృషి చేస్తానని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలిపారు. బాధ్యతలు తీసుకున్న తిరుమలరావు రావును సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు సాయి దత్త మానస పీఠం దుప్పట్లు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర -పెందుర్తి: పెందుర్తి సాయి దత్త మానస పీఠం వ్యవస్థాపకులు స్వామి సాయిదత్త లోకేశ్వరానంద సబ్బవరం మండలం మల్లునాయుడు పాలెంలో బీసీ హాస్టల్ విద్యార్థులకు, దుప్పట్లు, నోటు పుస్తకాలు, భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. హాస్టల్ వార్డెన్ నాగభూషణంతో కలిసి విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు ఇతర సామగ్రిని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్య పట్ల మక్కువ కలిగి ఉండాలని తల్లిదండ్రులు గురువులను గౌరవించాలని ఉద్బోధించారు. పరిసరాల పరిశుభ్రతను బాధ్యతగా పాటించాలని సూచించారు. తోటి వారితో స్నేహంగా మెలిగే వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, అలాంటి ఆలోచనలతో ముందుకు సాగాలని విద్యార్థులకు ఉద్బోధించారు.

75వ వార్డులో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ...

విశాలాంధ్ర-పెదగంట్యాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రం అంతా పచ్చగా ,పరిశుభ్రంగా ఉండేలా "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 75వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో నెల్లి ముక్కు రామాలయ ప్రాంగణములో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు హాజరై ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం చెబుతూ ప్రజలందరూ ఈ కార్యక్రమములో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లిముక్కు గ్రంథాలయ భవనము, ఎస్సీ కాలనీ మరియు రజక పేటలో మంచి పైపులైన్లు వేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు కమిషనర్ శేషాద్రి,ఏ యమ్ హెచ్ ఓ కిరణ్,స్సో ఎస్ఎస్ఓ రామారావు, కార్పొరేటర్ రౌతు శ్రీనివాస రావు, పులి వెంకట రమణారెడ్డి, నమ్మిఅప్పారావు, ముసలయ్య,ములకలపల్లి వంశీ,శ్రీముసిరి శ్రీనివాస రావు,ములకలపల్లి పెంటయ్య, పెద్దాడ సోము నాయుడు టెకెటి అప్పారావు,, జ్యోతి రెడ్డి,నంబారు సింహాద్రి, లక్ష్మి, పులి శ్రీరామ రెడ్డి, శ్రీకాంత్, సోము నాయుడు, పుష్ప, ప్రసన్న,సన్నీ, మొల్లి రమణ,అప్పారావు, ఎల్లాజి రావు, అప్పల స్వామి, వెంకట రావు, ప్రసాద్, అప్పల నాయుడు, రమణ,రాజు, జీవీఎంసీ సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

డీఆర్ హెచ్పీ దాఖలు చేసిన ఆల్కెమ్ లైఫ్ సైన్సెస్

విశాలాంధ్ర-విశాఖపట్నం: యాక్టివ్ ఫార్మాస్యూటికల్ పదార్థాల (ఏపీఐ) మధ్యవర్తులు, ప్రత్యేక రసాయనాల యొక్క భారతీయ తయారీదారు అల్లోగెమ్ లైఫ్‌సైన్స్ లిమిటెడ్ మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ("సెబీ") తో దాని ముసాయిదా ఎర్ర హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్ హెచ్పీ) ను దాఖలు చేసింది. ఐపీఓలో ఫేస్ వాల్యూ యొక్క ఈక్విటీ షేర్ల యొక్క తాజా సంచిక ఉంటుంది, ఇది ప్రతి ఒక్కటి రూ. 190 క్రోర్స్ వరకు సమగ్రంగా ఉంటుంది. ఫేస్ వాల్యూ యొక్క 7,155,000 ఈక్విటీ షేర్లను రూ. 10 చొప్పున విక్రయించడానికి ఆఫర్. అమ్మకం కోసం ఆఫర్ 3,577,500 ఈక్విటీ షేర్లను కంటిలాల్ రామన్లాల్ పటేల్ చేత గ్రా 3,577,500 వరకు 3,577,500 వరకు ఫేస్ వాల్యూ యొక్క ఈక్విటీ షేర్లు మనీషా బిపిన్ పటేల్ (ప్రమోటర్ సెల్లింగ్ షేర్హోల్డర్) చేత ఉన్నాయి. ఆల్కెమ్ లైఫ్సైన్స్ లిమిటెడ్స్ ప్రొ పోజెస్ నెట్ నుండి ఉపయోగించుకోవటానికి పూర్తి లేదా పాక్షిక తిరిగి చెల్లించడం లేదా కంపెనీ ద్వారా లభించే కొన్ని రుణాలు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం మరియు వ్యాపార అవసరాలను తీర్చడానికి రూపొందింది.

సాగర్ నగర్ లో స్వర్ణాంధ్ర ...స్వచ్ఛభారత్

విశాలాంధ్ర-సాగర్‌నగర్ : భీమిలి నియోజకవర్గం 8 వ డివిజన్ సాగర్ నగర్ లోమన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో సాగర్ నగర్ లో స్వర్ణాంధ్ర ...స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఎల్ ఐ జి సి పార్కులో శుభ్రత పనులు చేసి పారిశుధ్య పరిరక్షణ మొక్కల పెంపకం నీటి పొదుపు ప్లాస్టిక్ నిషేధం స్వచ్ఛత భారత్ స్వర్ణాంధ్ర నినాదాలతో ర్యాలీ నిర్వహించి ప్రజలంతా శుభ్రత పాటించాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో 8వ వార్డు కార్పొరేటర్ నొడగల అప్పారావు 8వ డివిజన్ అధ్యక్షుడు శెట్టిపల్లి గోపి ఎనిమిదో డివిజన్ ప్రధాన కార్యదర్శి బోడేపూడి దొరబాబు శ్రీరామ వర్మ బొద్దు శ్రీనివాస్ కిల్లి శ్యామలరావు దువ్వి పరమేశ్వరరావు శానిటేషన్ సెక్రటరీలు శానిటేషన్ ఇంస్పెక్టర్ సిబ్బంది అంతా పాల్గొని సాగర్ నగర్ లో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

గొట్టిపల్లి ఇంటిగ్రేటెడ్ సేవా మందిరం బాలవికాస్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



విశాలాంధ్ర -అనందపురం: శ్రీ సత్యసాయి ఆదర్శ గ్రామం గొట్టి పల్లి ఇంటిగ్రేటెడ్ సేవా మంది రం బాల వికాస్ విద్యార్థులకు శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారికి పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఆనందపురం శ్రీ సత్యసాయి భజన మండలి సీనియర్ సేవాదళ్ కొట్యాడ లక్షణమూర్తి సహాయ సహకారాలతో స్థానిక భజన మండలి ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బంటు అప్పారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి ఆదర్శ గ్రామం కోఆర్డినేటర్ దబ్బీరు విజయ్ కుమార్, భజన మండలి కన్వీనర్ కోరాడ తమ్ము నాయుడు, కో కన్వీనర్ డీపీజె ఎస్ వి రత్నం (డిపి రాజు), బాల వికాస్ కోఆర్డినేటర్ దబ్బీరు వెంకట సంతోష్ కిరణ్, సీనియర్ సేవాదళ్ వత్సవాయి కృష్ణమూర్తి రాజు, సేవాదళ్ కోఆర్డినేటర్ డి కార్తీక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఈ ప్రాంతాల్లో విద్యుతుకు అంతరాయం

విశాలాంధ్ర-గాజువాక: గాజువాక మండల పరిధి కొన్ని ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్తుకు అంతరాయం కలుగుతుందని ఏపీ ఈ పీ డి సి ఎల్ కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 33 బై 11 కెవి జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కొత్త ఫీడర్ ఏర్పాటు క్రమంలో పేర్కొన్న ప్రాంతాలలో విద్యుత్తుకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అగనంపూడి సెక్షన్ పరిధిలోని జేఎన్ఎన్‌యు ఆర్ ఎం కాలనీ, మంగలపాలెం, దువ్వాడ సెక్టర్ 1, వెదుళ్ళ నరవ, శెట్టివానిపాలెం, నంగినారపాడు, అధనగిరి, గంగవరం,, వి కొత్తూరు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గుర్తించి సహకరించాలని అధికారులు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.